ఈనాడు విశాఖపట్నం
బుధవారం 5 సెప్టెంబరు 2018

# మహిళా పారిశ్రామికవేత్తల ముఖ్య పాత్ర

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : పారిశ్రామికాభివృద్ధిలో మహిళా పారిశ్రామిక వేత్తల పాత్ర కీలకమైనదని విశాఖ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె.హరిబాబు పేర్కొన్నారు. ఐఐఎం మహిళా పారిశ్రామికవేత్తల శిక్షణకు ఎంపికై విశాఖ ఐఐఎంలో ఇంక్యుబేషన్ ద్వారా శిక్షణ పొందుతున్న ఔత్సాహిక మహిళ పారిశ్రామిక వేత్తలతో మాట్లాడారు. పది మందికి ఉపాధి కల్పించే ఉద్యోగ ప్రదాతలుగా మహిళలు పారిశ్రామిక వేత్తలు కానుండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఐఎం డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్, ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న ఎంపీ హరిబాబు